క్లుప్తంగా

బీజేపీకి రాజీనామా

జక్రాన్‌పల్లి: మండలంలోని నల్లగుట్ట తండా మాజీ సర్పంచ్ మోహన్‌నాయక్ చౌహాన్ బీజేపీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు ముందు బీజేపీలో చేరానని తెలిపారు. ప్రస్తుతం లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నానని తెలిపారు. పార్టీలకు అతీతంగా లంబాడ జాతి శ్రేయస్సు కోసం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఇకనుంచి లంబాడ జాతి అభివృద్ధి కోసమే పని చేస్తానని తెలిపారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



డిచ్‌పల్లి: రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని ప్రొఫెసర్ పున్నయ్య పేర్కొన్నారు. తెయూలో ఆదివారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో 'వర్తమాన రాజకీయాలు- ఉన్నత విద్య' అనే అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలలో మౌలిక సౌకర్యాలను మెరుగుపరచాలని, యూనివర్సిటీల అభివృద్ధి కోసం నిధులను కేటాయించాలని అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధులు రమేష్ బాబు, మమత, బోడ అనిల్, భరత్, రవి నాయక్, ప్రసాద్, సంధ్య రెడ్డి, దీపిక, మహేష్, నాగరాజు, సాయికుమార్, దినేష్, చిత్రు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలి



జక్రాన్‌పల్లి: రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామంలో ఆదివారం పార్టీ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందన్నారు. బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్‌నాయక్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేపీ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు సందీప్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొప్పు రాజేందర్, సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ జగడం పోశన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ర్యాలీ

మాక్లూర్: చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ మండలంలోని దుర్గానగర్ కింది తండాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ సరిత ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో విద్యార్థులు ముందుగా గ్రామంలోని అన్ని వీధుల్లో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. చెట్లకు నీరు పోశారు. అనంతరం తెయూ ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి శిబిరాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డి సుమలత, శ్వేత, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉర్దూ అకాడమీ చైర్మన్‌కు సన్మానం



వర్ని: రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన తాహెర్‌బిన్ హందాన్‌ను రాష్ట్ర పీసీసీ డెలిగేట్ కునిపూర్ రాంరెడ్డి సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో తాహెర్‌ని కలిసి భవిష్యత్తులో పార్టీ పరంగా వ్యక్తిగతంగా ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. సాయిలు, రవి, విఠల్, ప్రకాశ్ ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నాయకులు ఆదివారం భూమి పూజ చేశారు. మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా రూ.25 లక్షలు మంజూరు చేయించారు. దీంతో గ్రామంలో రూ.10 లక్షలతో మహిళా సంఘ భవన నిర్మాణం, రూ.10 లక్షలతో ఇందిరమ్మ కాలనీలోని మురికి కాలువల నిర్మాణం, రూ.5 లక్షలతో శివలింగయ్య ఆలయ ఆవరణలో షెడ్డు నిర్మాణానికి నాయకులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పార్టీ ఆలూర్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, నాయకులు డేగ పోశెట్టి, క్లైం మల్లారెడ్డి, నవనీత్, ఉదయ్, ముత్యం, నారాయణ, భాస్కర్, సంజీవ్, వంశీ, పవన్, మహేశ్, శ్రీకాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

దర్జాగా కబ్జా

- నగరంలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువు
- యథేచ్ఛగా ఆక్రమిస్తున్న అక్రమార్కులు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్ నగరంలో ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే చాలు, అక్రమార్కులు యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో పేదలు గుడిసెలు వేసుకుంటే అధికారులు నానా హంగామా చేస్తారు. కానీ పలుకుబడి ఉన్న పెద్దోళ్లు కబ్జా చేస్తే మాత్రం అధికారులే అండగా ఉంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.


నగరంలోని పీఎఫ్, ఈఎస్‌ఐ ఆస్పత్రి వద్ద కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి

కార్పొరేషన్ రిపోర్ట్

నిజామాబాద్‌నాగారం: నగరంలో ఎటుచూసినా ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతునే ఉన్నాయి. అక్రమార్కులకు అధికారుల అండదండలు ఉండటంతో ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు సైతం యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. అయినా ఎవరూ స్పందించడం లేదు. నగరంలోని ఖిల్లా ప్రాంతంలో సర్వేనంబర్ 2545, 3258లో ఎర్రకుంట(బొడ్డెమ్మచెరువు) 28ఎకరాల్లో ఉండేది. ప్రస్తుతం ఆక్రమణలు పోను మిగిలింది కొన్ని గుంటల భూమి మాత్రమే. 1965 నుంచి 2015వరకు రికార్డుల్లో శిఖం భూమిగానే నమోదై ఉంది. కానీ అక్రమార్కులు 1965 కంటే ముందు ఓ వ్యక్తి పేరుపై ఇనామ్ భూమి ఉన్నట్లు రికార్డుల్లో సృష్టించారు. తర్వాత అతడి వారసులమని చెప్పుకొని కొందరు ఈ భూమి కోసం కొన్నేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగి చివరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. 2016లో ఓ సర్వేయర్‌ను భూమిని పరిశీలించడానికి పంపించారు. సదరు సర్వేయర్ డంపింగ్‌యార్డు, శ్మశానాలు మినహా ఐదున్నర ఎకరాల ప్రభుత్వ స్థలం ఖాళీ ఉందని నివేదిక ఇచ్చారు. అయితే ఈ భూమిలో నుంచి ఎకరంన్నర ప్రభుత్వం నుంచి పట్టా పొందిన్నట్లు ఒక వ్యక్తి రికార్డులు సృష్టించి దానిని ఇతరకు విక్రయించాడు. ఈ భూమిని కొనుగోలు చేసిన ఒక వర్గానికి చెందిన నాయకుడు మరో ఐదు ఎకరాలు తన పేరున 1980లోనే మార్పిడి జరిగిన్నట్లు రికార్డులు సృష్టించాడు. ఐదెకరాలు కరెక్షన్ జరిగిన్నట్లు ఫైల్ సృష్టించి కబ్జాదారుడికి అందజేశారు. 1980లో కరెక్షన్ జరిగిన ఫైల్ ఇటీవల పాస్ మ్యాప్‌లో రావడంతో రెవెన్యూ ల్యాండ్ సర్వే అధికారుల పనితీరు వెనుక ఎన్ని మాముళ్లు చేతులు మారయో ఊహించవచ్చు. మరో రెండున్నర ఎకరాలు ఇంకో వ్యక్తి పేరిట ఉన్నట్లు సృష్టించారు. ఇలా ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి.

■ న్యాల్‌కల్‌రోడ్‌లో రేడియో స్టేషన్ వద్ద వాటర్ ట్యాంక్ ప్రాంతంలో రూ. కోట్లు విలువైన ప్రభుత్వ స్థలం ఉంది. సర్వేనంబర్1687లో మొత్తం 16 ఎకరాలు 14గుంటల భూమి ఉంది. అప్పటి ప్రజాప్రతినిధి అండతో స్థానిక అధికారుల సహకారంతో దర్జాగా ఈ భూమిని కబ్జా చేసేశారు. హరతహారం కింద నాటిన మొక్కలను తొలగించారు. ఇందులో సుమారు 800గజాల భూమిపై అక్రమార్కులు కన్నేశారు. పోర్జరీ పత్రాలు సృష్టించి 150గజాల చొప్పున పలువురికి అమ్మేశారు. గజం రూ. 25వేల నుంచి రూ.30వేల వరకు పలుకుతుంది. కేవలం రూ. 9వేలకు అందినకాడికి అందుకొని స్థలాన్ని అమ్మేశారు. ఇందులో చోటామోటా నాయకులకు డబ్బుల పంపిణీ కూడా జరిగిన్నట్లు సమాచారం. అక్కడ స్థలాన్ని కొన్న ఓ సంఘ సభ్యులు గత ప్రజాప్రతినిధిని ఒప్పించి మరీ రూ. 7లక్షల నిధులు కూడా మంజూరు చేయించుకున్నారు.

■ ఇదే ప్రాంతంలో ఓ కార్పొరేటర్ నేరుగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసేశారు. సర్వేనంబర్ 1684, 1685లో సుమారు 10ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో దర్జాగా కార్పొరేటర్ 800గజాల భూమిని కబ్జా చేసి మరీ కంచె కట్టేశాడు. చిన్నపాటి వాగ్వాదాంతో గత డిసెంబర్ 18న ఈ ప్రాంతంలో కార్పొరేటర్‌కు స్థానికులకు గొడవ జరిగింది. నేరుగా ప్రజావాణిలో సైతం ప్రభుత్వ భూమి కబ్జా చేశాడని ఫిర్యాదు చేశారు.


న్యాల్‌కల్‌రోడ్‌లోని వాటర్‌ట్యాంకు వెనక..


ఖిల్లా ప్రాంతంలో..

ఫిర్యాదులు చేసినా..

నగరంలో ఖిల్లా ప్రాంతంలో, న్యాల్‌కల్‌రోడ్ ప్రాంతంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్న విషయాన్ని మున్సిపల్ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. గత ఏడాది ఫిబ్రవరి 20న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సైతం ఎంఐఎం ఫ్లోర్ లీడర్ షకీల్, బీఆర్‌ఎస్ కార్పొరేటర్ బబ్లూఖాన్ ప్రస్తావించారు. ఆగష్టు 25న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో మళ్లీ ఫిర్యాదులు చేయడానికి ఎవరు ముందుకు వస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

మహిళామణులకు సన్మానం

నిజామాబాద్ నాగారం: మేడ్చల్ పట్టణంలో ఆదివారం తెలంగాణ మున్నూరుకాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి మహిళా ఉద్యోగులను ఆహ్వానించి, సన్మానించారు. నిజామాబాద్ జిల్లా నుంచి అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి, ఇండియన్ హాకీ ఉమెన్ కోచ్ యెండల సౌందర్య పటేల్, రేలారే రేలా గంగా పటేల్, ఎస్ విజయలక్ష్మి పటేల్ జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సుమలత పటేల్ అసోసియేట్ ప్రొఫెసర్ జీజీ కాలేజ్, స్వర్ణలత పటేల్ సీడీపీవో ఐసీడీఎస్, విజయలక్ష్మి పటేల్, భాగ్యలక్ష్మి పటేల్ సహా పలువురిని సన్మానించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న, సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల శ్రీనివాస్ పటేల్, కోట్ల అరుణ కుమారి పటేల్, తోట రాజశేఖర్ పటేల్, డాక్టర్ రవి అబ్బాపూర్ పటేల్, లింబాద్రి పటేల్, శ్రావణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణులకు అండగా ఉంటాం



మాట్లాడుతున్న బ్రాహ్మణ సంక్షేమ వేదిక రాష్ట్ర వ్యవస్థాపక కార్యదర్శి బాల శ్రీనివాస్

నిజామాబాద్ సిటీ: పేద బ్రాహ్మణులకు తోడ్పాటు అందించడానికి బ్రాహ్మణ సంక్షేమ వేదిక నిరంతరం కృషి చేస్తోందని వేదిక వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బాల శ్రీనివాస్ అన్నారు. వారికి అన్నివేళల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోగల అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి గీతా భవనంలో ఆదివారం వేదిక సర్వసభ్య సమావేశం, మల్టీపర్పస్ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నివసిస్తున్న నిరుపేద బ్రాహ్మణులకు విద్యా, వైద్యం, స్వయం ఉపాధి తదితర అంశాల్లో రాయితీతో కూడిన ఆరోగ్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. 400 మంది బ్రాహ్మణులకు గుర్తింపు కార్డులు అందజేశారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా యుగంధర్, జిల్లా అధ్యక్షుడిగా జనగామ చంద్రశేఖరశర్మను నియమించినట్లు ప్రకటించారు. అనంతరం రాఘవేంద్ర శర్మ శిష్యబృందం ఆధ్వర్యంలో వేద పఠనం, కుమారి శ్రావ్య అన్నమయ్య సంకీర్తనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సంఘ ప్రతినిధులు ఫణీంద్రా, అజయ్ సంగ్వాయ్, రాజ్‌కుమార్ సుబేదార్, ప్రశాంత్ జోషి, శ్రీధర వెంకట రాజారమణశర్మ, కులకర్ణి రవితేజ, రామకృష్ణ, వెంకట కిషన్‌రావు, పావనిశర్మ, నేరెళ్ల మల్లికార్జున రావు, గొల్లపల్లి ఫణీంద్రా, చాడావరపు శ్రీనివాస్, సీఎస్ఆర్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీలో అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని మారుతినగర్ స్నేహ సొసైటీలో ఆదివారం మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. లక్ష్మిప్రియనగర్‌కు చెందిన ప్రభుత్వ టీచర్ సునీల్–రోజా దంపతులు తమ కూమర్తెలు గ్లాడిస్ హన్నా, యూనిస్ హాన్న పుట్టినరోజు వేడుకలను సొసైటీలో నిర్వహించారు. అనంతరం మానసిక వికలాంగులకు అన్నదానం, కేక్ పంపిణీ చేశారు. ఈడేన్ ఫౌండేషన్ సంఘ సభ్యులు, సొసైటి కార్యదర్శి జ్యోతి, సిద్ధయ్య పాల్గొన్నారు.

హరితహారం చెట్ల నరికివేత

బాల్కొండ: మండలంలోని నాగంపేట్‌లో హరితహారం మొక్కలు విద్యుత్ తీగలకు తగులుతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు తొలగింపు పనులు చేపట్టారు. ఇది చూసిన పలువురు హరితహారంలో భాగంగా మొక్కలను నాటుడెందుకు.. విద్యుత్ తీగలకు తగులుతున్నాయని నరుకుడెందుకు అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ తీగలకు దూరంగా మొక్కలు నాటి సంరక్షించాలని పలువురు కోరుతున్నారు.



సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి





తెయూలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు.. బోర్గాం(పి) గ్రామంలో.. నిజామాబాద్ నగరంలో..

మోపాల్/డిచ్‌పల్లి/నిజామాబాద్‌అర్బన్: సంఘ సంస్కర్త, సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలేకు విద్యార్థి సంఘాల నాయకులు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పూలే చిత్రపటానికి వారు పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆమె సేవలను కొనియాడారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం, సీపీఐ నాయకులు సుధాకర్, ఓమయ్య, అంజలి ఉన్నారు. అలాగే హమల్‌వాడీలో, తెలంగాణ యూనివర్సిటీలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అక్షయ్, రవీందర్, హన్మాండ్లు, నవ్య, బిందు, అశ్విన్, సాయి పవన్ ఉన్నారు. బోర్గాం(పి) 5వ డివిజన్‌లో పూలే వర్ధంతిని స్థానిక యూత్ సభ్యులు నిర్వహించారు. కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. సభ్యులు యాదవ్ నరేష్, దండు శ్రీకాంత్, రచ్చ ఆనంద్, బంటు శ్రీనివాస్, యాదల మహేష్, కల్లెడ భాస్కర్, కల్లెడ సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కృపాల్‌సింగ్ డిమాండ్ చేశారు. నగరంలో ఆదివారం సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీచర్ల సమస్యల పరిష్కారం కోసం త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామన్నారు. అలాగే పీఆర్సీ 51శాతం ఫిట్‌మెంట్‌తో ఇవ్వాలని కోరుతామన్నారు. సంఘ నాయకులు రవీందర్, గంగధర్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వంజరి చారిటబుల్ ట్రస్ట్..



నిజామాబాద్‌నాగారం: నగరంలోని నాందేవ్‌వాడలోగల వంజరి సంఘం కార్యాలయంలో ఆదివారం 'వంజరి చారిటబుల్ ట్రస్ట్' కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ట్రస్ట్ నూతన కార్యవర్గాన్ని జిల్లా వంజరి సంఘం అధ్యక్షుడు బోనేకర్ భూమయ్య, కోశాధికారి నవాతే నరసన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాస్టర్ శంకర్, ప్రధాన కార్యదర్శిగా పోతనకల్ లక్ష్మీనారాయణ, కోశాధికారి కరిపే రవీందర్, ఉపాధ్యక్షులు కాపుకార్ భూమేష్, గంగోనే భూపతిరావు, కార్యదర్శులుగా కాలేరు గడ్డం శ్రీనివాస్, గల్వే గంగాధర్ గొట్టుముక్కల, కార్యనిర్వాహక కార్యదర్శిగా గోపాల్ శ్రీధర్, కార్యవర్గ సభ్యులుగా గంగోనే విఘ్నేష్, సతీష్, కరిపపె మధుసూదన్, దయావార్ రాజేందర్ ఎన్నికయ్యారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

మున్నూరుకాపు సంఘం..

నిజామాబాద్ నాగారం: జిల్లాకేంద్రంలోని శివాజీనగర్ మున్నూరుకాపు సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఇదివరకే సంఘం అధ్యక్షుడిగా బండారి బలరాం జగదీశ్, ప్రధాన కార్యదర్శి ఆది శ్రీనివాస్ ఏకగ్రీవం కాగా, మిగితా స్థానాలైన ఉపాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి పోస్టులకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో శివాజీనగర్ మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షుడిగా ఈర్ల శ్రీధర్, సంయుక్త కార్యదర్శిగా రామర్తి రాజు, కోశాధికారిగా అయిటి శంకర్ ఎన్నికయ్యారు.



బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	65,800	వెండి (కిలో)	76,200
22 క్యారెట్స్	60,680	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	08	16	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	40	60	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	35	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భీమా (తెలుగు) - 10.50, 1.40, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	ప్రేమలు (తెలుగు) - 1.30, 7.30 రికార్డ్‌బ్రేక్ (తెలుగు) - 4.30 ఆపరేషన్ వాలెంటైన్(తెలుగు)-10.30
స్క్రీన్-3	గామి (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	శైతాన్ (తెలుగు) - 10.20, 1.20, 4.20, 7.20, 10.20
స్క్రీన్-2	గామి (ఇంగ్లీష్) - 10.00, 1.10, 7.35, 10.45 ప్రేమలు (తెలుగు) - 4.20
స్క్రీన్-3	భీమా (తెలుగు) - 12.20, 6.55 డ్యూన్-2 (ఇంగ్లీష్) - 3.25 ఆపరేషన్ వాలెంటైన్(తెలుగు) - 10.00
స్క్రీన్-4	బాబు (తెలుగు) - 1.30 రికార్డ్ బ్రేక్ (తెలుగు) - 4.15 ప్రేమలు (తెలుగు) - 10.15
దేవి	ప్రేమలు (తెలుగు)
నటరాజ్	శైతాన్ (హిందీ)
లలితామహల్	భీమా (తెలుగు)
విజయ్	గామి (తెలుగు)

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- ఏసీపీ శ్రీనివాస్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

బోధన్‌టౌన్: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మాతృశ్రీ పాఠశాల ఫేర్ వేల్ డే సెలబ్రేషన్స్ ఏఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. విద్యాలయాలు దేవాలయాల వంటివని, విద్యార్థులు గురువులు చెప్పిన చదువును ఆవలింపు చేసుకోవాలని, నిర్లక్ష్యంతో కూడిన విద్య భవిష్యత్తును అంధకారం చేస్తుందని సూచించారు. విద్యాభ్యాసంలో పదో తరగతి కీలకమైందని ఇక్కడి నుంచే విద్యార్థి భవిష్యత్తు నిర్ధారణ అవుతుందని ఇక్కడ నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు ఉండదన్నారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధ, క్రమశిక్షణతో చదివి మంచి ఉత్తీర్ణత శాతాన్ని నెలకొల్పాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగ్‌నాథ్, పాఠశాల కరస్పాండెంట్ సిరిగిరి దిగంబర్‌రావు, విద్యావికాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్, తెలుగు పండిట్ అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దాడులను ప్రతిఘటిద్దాం

కమ్మర్‌పల్లి: సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను ప్రతిఘటిద్దామని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెక్క పిలుపునిచ్చారు. ఆదివారం కమ్మర్‌పల్లి మండలం హాసకొత్తూర్‌లో పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తెక్క మాట్లాడుతూ.. మహిళలకు ఇంటా, బయట తీవ్ర వివక్ష ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు సురేశ్, సత్యనారాయణగౌడ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి


సమావేశంలో మాట్లాడుతున్న దాసు

ఆర్మూర్‌టౌన్: కేంద్ర ప్రభుతం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆదివారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆర్మూర్ డివిజన్ కమిటీ ఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హర్యానా, పంజాబ్‌కు చెందిన రైతులు శాంతియుతంగా ఢిల్లీ యాత్ర చేపడితే వారిపై కాల్పులు సరైంది కాదన్నారు. దీనికి మోదీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఖాజా మొహినుద్దీన్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు బాబురావు, దేవన్న, ధర్మపురి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన యోగా శిక్షణ శిబిరం



పెర్కిట్: ఆర్మూర్ పట్టణంలోని నాగలింగేశ్వర ఆలయ ఆవరణలో పది రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వాహకుడు, పతంజలి యోగా సమితి ఇందూరు జిల్లా అధ్యక్షుడు తొర్తి బుచ్చన్నను యోగా సాధకులు ఘనంగా సన్మానించారు. అనంతరం భారత్ స్వాభిమాన్ ట్రస్టు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్టు సభ్యులుగా జగన్మోహన్ రెడ్డి, కలిగోట్ గంగాధర్, మ్యాక పండరీష్, దార్ల చిన్న ముత్తెన్న, బొబిడె చంద్రశేఖర్, దొండి జయరాజ్, సురేందర్ రెడ్డి, కొక్కుల లింగం, దమ్మన్న స్వామి, హజారి ధర్మేందర్, లిక్కి శంకర్, కొడిచెర్ల అరుణ్, నరేందర్, నాగ రాములు, ప్రకాశ్, గణేశ్, గంగాధర్, విజయ్ తదితరులు ఎన్నికయ్యారు.